# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం | 02 జూన్, 2026 | పేజీలు :08


## ప్రజావాణికి 148 ఫిర్యాదులు



**ప్రజాపక్షం/నిజామాబాద్:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 148 ఫిర్యాదులు అందాయి. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు కిరణ్‌కుమార్, భుజంగరావు, డీఆర్ఓ గీత, జడ్పీ సీఈఓ సాయగౌడ్, నగరపాలక సంస్థ కమీషనర్ దిలీప్‌కుమార్, డీపీఓ శ్రీనివాస్, డీఆర్‌డీఓ సాయన్న, బోధన్ ఏసీపీ శ్రీనివాస్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలి

**ప్రజాపక్షం/కరీంనగర్:** ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యతనిచ్చి.. క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ చిత్రా మిశ్రా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. కొన్ని దరఖాస్తులను అక్కడికక్కడే పరిష్కరించారు. మొత్తం ప్రజావాణికి 188 దరఖాస్తులు వచ్చాయి. ప్రజావాణి కార్యక్రమాన్ని సీఎంఓ అధికారులు పర్యవేక్షిస్తున్నారని.. సిబ్బంది నిబంధనలు పాటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్జీ పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. శాఖల వారీగా పెండింగ్ లో ఉన్న లోకాయుక్త, ఎన్ హెచ్ఆర్సీ తో పాటు కోర్టు కేసుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి**

రెడ్ క్రాస్ సేవలను విస్తరించేందుకు, వరదలు, విపత్తులు, ఆపద వేళ బాధితులకు సహాయం అందించేందుకు ఉద్యోగులు రెడ్ క్రాస్ సొసైటీలో సభ్యత్వం పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**మున్సిపల్‌లో అర్జీలను స్వీకరించిన కమిషనర్**

కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి లో సోమవారం 'ప్రజావాణి' కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ వివిధ డివిజన్ల నుండి వచ్చిన ప్రజల నుండి వినతి పత్రాలను, దరఖాస్తులను స్వీకరించారు. వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 16 ధరఖాస్తులలో ఇంజనీరింగ్ 2,టౌన్ ప్లానింగ్ 5, రెవెన్యూ 6, పెన్షన్ 1, పారిశుధ్యం 2 చొప్పున రావడం జరిగింది. ప్రధానంగా కొత్త డ్రైనేజీల నిర్మాణం, అనాథరైజ్డ్ కన్ స్ట్రక్షన్, మ్యుటేషన్, హౌజ్ నెంబర్ ఆన్ లైన్, న్యూ పెన్షన్, కుక్కల బెడద లాంటి తదితర సమస్యల పై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా



కమిషనర్ మాట్లాడుతూ.. ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని త్వరితగతిన పరిశీలించి పెండింగ్ లేకుండ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజావాణిలో నమోదైన ప్రతి సమస్యను విభాగాల ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని...నిర్దేశిత గడువులోగా పరిష్కరించాలన్నారు.

### వర్కింగ్ జర్నలిస్టులందరికీ
# అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి:** జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ కార్డులు మంజూరు చేయాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీయూడబ్ల్యూజే (ఐజేయు ) పెద్దపల్లి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్, జిల్లా అధ్యక్షులు మల్లావర్జుల వంశీ విద్యానంద్, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణదాసు అశోక్ కలెక్టర్‌తో మాట్లాడుతూ పెద్ద, మధ్య, చిన్న తరగతి పత్రికలకు, ఎలక్ట్రానిక్ మీడియాకు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న మండల రిపోర్టర్లందరికి సీఎ సర్టిఫికెట్‌తో ఎటువంటి సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పోలీస్ కమిషనరేట్, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్సిఎల్ వంటి ప్రతిష్టాత్మక రంగాలు ఉండటంతో పాటు మూడు మండలాలు విస్తరించి ఉన్నాయని ఈ నేపథ్యంలో అక్కడ ప్రధాన పత్రికలకు రాత్రింబవళ్లు శ్రమిస్తున్న 9 మంది ప్రతినిధులకూ అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వడం ఎంతో అవసరమని కలెక్టర్ కు వివరించారు. మొదటి విడతలో కమిటీ ఆమోదించినప్పటికీ కొందరు నిజమైన వర్కింగ్ జర్నలిస్టులను పక్కన పెట్టారని, వారి వివరాలపై మరొకసారి క్షుణ్ణంగా పరిశీలన జరిపి కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ప్రింట్ అయ్యి వివిధ కారణాలతో హోల్డ్‌లో పెట్టిన అక్రెడేషన్ కార్డులను సైతం వెంటనే విడుదల చేయాలన్నారు. సంఘం నాయకుల విజ్ఞప్తిపై కలెక్టర్ కోయ శ్రీహర్ష సానుకూలంగా స్పందించారు. వర్కింగ్ జర్నలిస్టులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు టి.కె. శ్రీనివాస్, సామల హరికృష్ణ, మండల అధ్యక్ష, కార్యదర్శులు వీరమల్ల విద్యాసాగర్ రావు, ఆకుల రమేష్, జిల్లా నాయకులు ఎండి గౌస్ పాషా, తగరం రాజు, ముత్యాల నర్సయ్య, కొమురవెల్లి భాస్కర్, బాలయ్య, మృత్యుంజయ, లింగమూర్తి, తిరుమల సురేష్, ముఖేష్, జైపాల్, మోదుంపల్లి సాగర్, పాల్గొన్నారు.

# మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అరెస్ట్

### చనిపోయాడనుకున్న ధూమ్ ఖలీద్ బతికే ఉన్నాడు
### కరీంనగర్ రూరల్ సిఐ నిరంజన్ రెడ్డి

**ప్రజాపక్షం/కొత్తపల్లి:** దశాబ్దకాలంగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకుంటూ చనిపోయాడనుకున్న మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ మహ్మద్ అబ్దుల్ వాజీద్ అలియాస్ ధూమ్ ఖాలీద్ బతికే ఉన్నాడని కరీంనగర్ స్పెషల్ టాస్క్ సిఐ నిరంజన్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ కమీషనరేట్ పరిధిలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అయిన ధూమ్ ఖాలీద్ గత పదేళ్లుగా పోలీసులకు చిక్కకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని ఎవరిని అడిగినా చనిపోయాడని చెబుతున్నారని తెలిపారు. అప్పట్లో ఇంజనీరింగ్ విద్యార్థినిపై మానభంగానికి పాల్పడిన తరువాత ధూమ్ ఖాలీద్‌పై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారని కాళ్లపై బండరాళ్లతో తీవ్రంగా చితకబాదారని దీంతో ఆసుపత్రికి తరలించగా వైద్యులు రెండు కాళ్లను తీసేశారని పేర్కొన్నారు. అరెస్ట్ అయి బెయిల్ పై బయటకు వచ్చిన ధూమ్ ఖాలీద్ పరారై మహారాష్ట్రలోని పలు చోట్ల షెల్టర్ తీసుకున్నట్లు సమాచారం ఉందని కాళ్లు లేకపోయినా మహారాష్ట్రలో తన నేర ప్రవృత్తిని ఖాలీద్ కొనసాగిస్తున్నాడని మహారాష్ట్రలోని నాగ్‌పూర్, నాందేడ్, చంద్రపూర్, బల్లార్ష తదితర ప్రాంతాల్లో గ్యాంగులను ఏర్పాటు చేసుకొని నేరాలకు పాల్పడుతున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. బిచ్చగాని వేషంలో దర్గాల వద్ద షెల్టర్ తీసుకుంటూ వాహనాల్లో తిరుగుతూ నేరాలకు పాల్పడుతున్నట్లు విచారణలో తేలింది.

**కరీంనగర్‌లో..:** హైదరబాద్ లో పలు క్రిమినల్ కేసులకు పాల్పడిన ధూమ్ ఖాలీద్ కరీంనగర్ పోలీసులకు మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ అని చెప్పాలి. పలు కేసుల్లో శిక్ష కూడా పడిన ఖాలీద్‌పై కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో 5, వన్ టౌన్‌లో 2, టు టౌన్ లో 1 కేసు నమోదు కాగా మహారాష్ట్రలోని నాందేడ్ , నాగ్‌పూర్, బల్లార్ష, చంద్రపూర్ లలో కేసులు నమోదయ్యాయి. చైన్ స్నాచింగ్, గ్యాంగ్ రేప్, దారి దోపిడీలకు పాల్పడే ముఠాలను ఏర్పాటు చేసుకొని ధూమ్ ఖాలీద్ నేర ప్రవృత్తిలోకి యువతను లాగేవాడు. కరీంనగర్‌లోని పలు ప్రాంతాల్లో ధూమ్ ఖాలీద్ పాల్పడిన నేరాలపై పోలీసులకు ఫిర్యాదులు ఇవ్వలేదని తేలింది. గత కొంత కాలంగా కరీంనగర్ పోలీసులు ధూమ్ ఖాలీద్ కోసం శ్రమిస్తున్న సందర్భంలో హైదరాబాద్ సమీపంలోని మేడిపల్లి ప్రాంతంలో పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ధూమ్ ఖాలీద్ భార్యను చంపాలని గత 6 నెలలుగా ప్రయత్నిస్తున్నాడని పోలీసుల విచారణలో తేలింది. ఆమెను హతమార్చేందుకు స్కెచ్ వేయడంలో భాగంగానే ఖాలీద్ కరీంనగర్ పరిసర ప్రాంతాల్లో తిరుగుతున్నట్లుగా పోలీసులు సమాచారం అందుకున్నారు. సోమవారం ధూమ్ ఖాలీద్ కరీంనగర్ వచ్చాడన్న సమాచారం అందుకున్న పోలీసులు కరీంనగర్ రూరల్ సీఐ నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో ధూమ్ ఖాలీద్ ను అరెస్ట్ చేసి అదుపులోకి తీసుకున్నారు. ఇంజనీరింగ్ విద్యార్థిని రేప్ చేసిన కేసులో అతన్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పర్చారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం, రూరల్ ఏసీపీ విజయ్ కుమార్ లు సీఐ నిరంజన్ రెడ్డితో పాటు పోలీస్ సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. పరారీలో ఉన్న క్రిమినల్స్ కోసం స్పెషల్ టాస్క్ పెట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఇలాంటి కరుడుగట్టిన నేరస్తులను జైళ్లోనే ఉంచాలని బయటకు వస్తే మరిన్ని దారుణాలకు ఒడిగట్టే ప్రమాదం ఉందని నగరవాసులు అభిప్రాయపడుతున్నారు. ధూమ్ ఖాలీద్‌కు కఠిన శిక్షలు పడేలా చూడాలని పోలీసులను కోరుతున్నారు.




# లాటరీ పద్ధతిలో హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సీట్ల కేటాయింపు

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** 2026–27 విద్యా సంవత్సరానికి హైదరాబాద్ లోని బేగంపేట, రామంతా పూర్ పబ్లిక్ స్కూల్లలో 1వ తరగతి(ఇంగ్లీష్ మీడియం)లో సీట్ల కేటాయింపు లాటరీ పద్ధతిలో పూర్తి చేశామని జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (బేగంపేట) నందు ప్రవేశాల కొరకు లాటరీ పద్ధతిన ఎంపిక ప్రక్రియను చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి మాట్లాడుతూ జిల్లాకు చెందిన ఎస్సీ విద్యార్థిని,విద్యార్థులకు మొత్తము (2) సీట్లు కేటాయించడం జరిగిందని అన్నారు. ఆసక్తి, అర్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులను స్వీకరించామని, కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో, తల్లిదండ్రుల సమక్షంలో లాటరీ పద్ధతిన హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ప్రవేశాల కోసం విద్యార్థులను ఎంపిక చేసామని అన్నారు. ఒకటవ తరగతిలో రాంపల్లి గ్రామానికి చెందిన కారాసి ఆత్ర,గోదావరి ఖని కు చెందిన జంజర్ల సుహాసిని లను లక్కీ డ్రాప్ ద్వారా ఎంపిక చేశామని అన్నారు.ఈ కార్యక్రమంలో



జిల్లా షెడ్యూల్ కులాల అధికారి ఎం రవీందర్,విద్యా శాఖ అధికారి జి.శారద,అదనపు షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శ్రావణ్ కుమార్,విద్యార్థిని విద్యార్థులు,తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** సైబర్ నేరాలు,మదకద్రవ్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి సిఐ ప్రవీణ్ కుమార్ అన్నారు.పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూర్ గ్రామంలో పెద్దపల్లి రూరల్ ఎస్ఐ మల్లేష్ ఆధ్వర్యంలో సోమవారం కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ హాజరై గ్రామస్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ఆస్తి సంబంధిత నేరాలు ,సైబర్ మోసాలు, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలు, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల బాధ్యతలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, లింకులను నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను పంచుకోవద్దని సూచించారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, అనుమానాస్పద కార్యకలాపాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని సూచించారు.కార్యక్రమం అనంతరం వాహనాల తనిఖీలు నిర్వహించగా,సరైన పత్రాలు లేని 6 ఆటోలు, 34 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, బీమా పత్రం తదితర పత్రాలను వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఖేతీ బచావో అభియాన్‌తో రైతులకు అవగాహన

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్, కొజన్ కొత్తూర్ గ్రామాల్లో సోమవారం నిర్వహించిన ఖేతీ బచావో అభియాన్ వ్యవసాయ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ రైతులకు నేల ఆరోగ్య పరిరక్షణ, సమీకృత పోషక యాజమాన్యం,నానో యూరియా–నానో డీఏపీ వినియోగంపై అవగాహన కల్పించారు. పంట అవశేషాలను తగులబెట్టవద్దని, ఉల్లంఘనలకు పాల్పడితే రూ.5 వేల నుంచి రూ.25 వేల వరకు జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. సన్న రకాల వరి సాగు ద్వారా మెరుగైన ధరతో పాటు ప్రభుత్వ బోనస్ పొందాలని రైతులకు ఏవో సూచించారు.ఈ కార్యక్రమంలో కేశాపూర్ సర్పంచ్ చల్లా రక్షిత, ఏఈఓ వినోద్,రైతులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనుగోలు

**ప్రజాపక్షం/చొప్పదండి :** చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం రైతన్నల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని రైతన్నల కష్టం తీర్చడమే ధ్యేయంగా ప్రత్యేక శ్రద్ధతో పని చేస్తున్నారని దానికి నిదర్శనమే చొప్పదండి వ్యవసాయ మార్కెట్ రాష్ట్రంలోనే అత్యధిక మక్కల కొనగొలు కేంద్రంగా నిలిచిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేశ్ కొనియాడారు. రాష్ట్రం మొత్తం మీద 3 కేంద్రాలకు మాత్రమే అనుమతి ఉంటే చొప్పదండి కేంద్రానికి ప్రత్యేకంగా అనుమతి ఇప్పించి తాను ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నిబద్ధతకు రైతులు సాక్ష్యమని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసేలా రాత్రింభవళ్లు అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ రైతులకు ఒక్క పైసా కూడా నష్టం రాకూడదని ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. రైతుల అభ్యర్థన మేరకు మక్కల కొనుగోలు కేంద్రాన్ని వారం రోజులలో ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీని కేవలం 24 గంటల్లోనే అమలు చేసి చూపారని అన్నారు. చొప్పదండికి మక్కల కొనుగోలు కేంద్రాన్ని కేటాయించడం రైతుల పట్ల ఎమ్మెల్యేకి ఉన్న అంకితభావాన్ని, చిత్తశుద్ధిని చాటిచెబుతుందన్నారు. ఇప్పటికే చొప్పదండి మార్కెట్‌లో 50 వేల క్వింటాళ్ల మొక్కజొన్న ధాన్యం కొనుగోలు చేసి రికార్డు సృష్టించారని తెలిపారు. మండలంలోని రైతన్నలకు మొక్కజొన్న అమ్ము



కొవడానికి అధిక మద్దతు ధర కల్పించారని పేర్కొన్నారు. క్వింటాలుకు రూ.2400 మద్దతు ధరతో చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల రైతులకు ఎంతో లాభం చేకూరిందని మక్కల కొనుగోలుతో లారీల కొరత ఉండడంతో ఎమ్మెల్యే స్వయంగా పై అధికారులతో మాట్లాడి వర్షం వస్తే రైతుల పంట తడిసిపోకుండా పంట నిల్వ ఉంచడానికి 2 గోదాములను యుద్ధప్రతిపదికన ఏర్పాటు చేసి నిజమైన రైతు బాంధవుడిగా నిలిచారని అన్నారు. రైతు కుటుంబంలో పుట్టిన బిడ్డగా రైతు కష్టం తెలుసని వారి కోసం పని చేయడం తృప్తిగా ఉన్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కోన్నట్లు మార్కెట్ చైర్మన్ తెలిపారు.

## కరీంనగర్ మేయర్‌కు ఆహ్వానం

**ప్రజాపక్షం/కరీంనగర్:** ఉత్తరాఖండ్ రాష్ట్రంలో జరిగే ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ 117 వ సమావేశాల్లో గౌరవ అతిథిగా పాల్గొనాల్సిందిగా కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు ఋషికేష్ నగరపాలక సంస్థ ఆహ్వానం పలికింది. ఈ మేరకు



సోమవారం ఋషికేష్ నగరపాలక సంస్థ నుండి మేయర్ కొలగాని శ్రీనివాస్ కు ఆహ్వాన పత్రికను పంపించారు. జూన్ 3, 4 తేదీల్లో ఋషికేశ్ నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ అధ్యక్షురాలు రేణు బాల గుప్తా అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశాలకు ముఖ్యఅతిథిగా ఉత్తరాఖండ్ ముఖ్య మంత్రి పుష్కర్ సింగ్ ధామి తో పాటు పలువురు క్యాబినెట్ మంత్రులు, రాజ్యసభ, లోక్ సభ సభ్యులు హాజరుకానున్నారు. ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ మేయర్స్ కార్యదర్శి, ఆహ్వాన కర్త మనోజ్ గుప్తా, సహ ఆహ్వాన కర్త, ఋషి కేష్ నగరపాలక సంస్థ మేయర్ రణజాయ్ పాన్వర్ ల ఆహ్వానం మేరకు మేయర్ కోలగాని శ్రీనివాస్ సమావేశాల్లో పాల్గొననున్నారు. ప్రధానంగా ఈ సమావేశాల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల మేయర్లు పాల్గొని పట్టణాభివృద్ధి, నగర పాలన, ప్రజా సేవల మెరుగుదల, స్మార్ట్ సిటీ కార్యక్రమాలు తదితర అంశాలపై చర్చించనున్నారు.

## రైతు ప్రభుత్వం అంటే..రైతులపై కేసులు పెట్టడమేనా?

**ప్రజాపక్షం/కరీంనగర్:** చొప్పదండి నియోజకవర్గంలో రైతులపై ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అక్రమ కేసులు నమోదు చేయిస్తూ వారిని ఏడిపిస్తున్నారని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ ఆరోపించారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి సోమవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు ప్రభుత్వం అంటే..రైతులపై కేసులు పెట్టడమేనా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.చొప్పదండి ఎమ్మెల్యే సత్యం రైతుల మీద పగపడుతున్నారని ఆరోపించారు. దమ్మ్ముంటే ధాన్యం కొనుగోలు పై చర్చకు రావాలని ఎమ్మెల్యే సత్యం కు సవాల్ విసిరారు. పగలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తే రైతులు నిలదీస్తారని రాత్రి వేళ...దొంగల్లాగా వచ్చి కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారని ఆరోపించారు. కేవలం రీల్స్ కొరకు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. లారెక్కి స్టంట్లు చేస్తున్నారు తప్ప రైతులకి ఒనగూర్చింది ఏమీ లేదన్నారు. దమ్మ్ముంటే నాపై కేసు పెట్టండి కానీ ఏమి తెలియని ప్రజలకు అన్నం అందిస్తున్న రైతులపై కేసులు పెట్టకండనీ పోలీసులకు విజ్ఞప్తి చేసారు.ధాన్యం కొనుగోలు చేయమని విజ్ఞప్తి చేసే రైతులను ఎమ్మెల్యే బెదిరింపులకు గురి చేస్తున్నారని, రౌడీ లాగ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.అన్నాడి దామోదర్ రెడ్డి, మహిపాల్ అనే రైతులపై కేసులు నమోదు చేశారు.8 మంది పై అక్రమ కేసులు పెట్టారనీ ఆవేదన వ్యక్తం చేసారు.చొప్పదండి లో నియంత పాలన కొనసాగుతుందన్నారు. స్తంబంపల్లి కరుణాకర్ అనే యువకునిపై అక్రమ కేసులు పెట్టి 14 రోజులు జైల్లో పెట్టారనివరన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తో పాటు మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్ రెడ్డి, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సం



**ప్రజాపక్షం/శంకరపట్నం:** మండలంలోని కాచాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి ఇందిరమ్మ ఇండ్లను సోమవారం గ్రామ పాలకవర్గం,హుజురాబాద్ మార్కెట్ కమీటి వైస్ చైర్మెన్ నాంపల్లి తిరుపతితో కలసి ప్రారంబించారు.గ్రామంలోని దాసరి రజిత,శనిగరపు అనితలకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకోగా ప్రారంభించి మాట్లాడారు.ఇందిరమ్మ రాజ్యంలో పేదల సొంతింటి కళ నెరవేరుతుందన్నారు.ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లింగంపల్లి కృష్ణారెడ్డి,పంచాయతీ కార్యదర్శి సంపత్,శంకర్,కాంగ్రెస్ జిల్లా నాయకులు ఊకంటి మధుకర్,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

## మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయం ఇఓగా వెంకన్న

**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండలం కొత్తగట్టు శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయం ఈవోగా వి.వెంకన్నబాధ్యతలు స్వీకరించారు.దేవాదయ దర్మదయ శాఖ తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ ప్రిన్సిపాల్ సెక్రటరి శ్రీమతి శైలజ రామాయర్,కమీషనర్ హనుమంత్ రావుల ఉత్తరుల మేరకు సోమవారం శ్రీ మత్స్యగిరీంద్ర స్వామి దేవాలయం ఈవోగా భాద్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆలయ చైర్మెన్ కోరెం రాజిరెడ్డి,మాజీ చైర్మెన్ మల్లరెడ్డి,ధర్మకర్తల మండలి,ఆలయ అర్చకులు సిబ్బంది శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతించారు.

## శంకరపట్నం ఎంపిడిఓగా పనాస అనిత



**ప్రజాపక్షం/శంకరపట్నం:** శంకరపట్నం మండల ఎంపీడీవోగా పనాస అనిత సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులు,సిబ్బంది ఎంపీడీవోకు పుష్పగుచ్చము అందజేసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ సర్పంచుల అరెస్టులు దారుణం




**ప్రజాపక్షం/గంగాధర:** గ్రామాలలో అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించాలని హైదరాబాద్ లోని సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడికి నిరసన కార్యక్రమంలో పాల్గొనకుండా పోలీసులు ముందస్తు అరెస్టులు చేయడం దారుణమని వెంకటాయపల్లి గ్రామ మాజీ సర్పంచు శ్రీమల్ల మేఘరాజు అన్నారు. అప్పులు చేసి గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు, సంఘ భవనాలు కట్టించామని మన ఊరు మన బడికి సంబంధించిన నిధులు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఎస్డిఎఫ సిడిఎఫ్, డిఎంఎప్టి బిల్లుల కోసం సంవత్సరాల నుంచి అధికారుల చుట్టూ తిరుగుతున్నా బిల్లులు మంజూరు చేయడం లేదని కేంద్ర, రాష్ట్ర నిధులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు కొందరు ఆత్మహత్యలు చేసుకోగా మరి కొందరు తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయారని ఆవదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని సర్పంచ్ డిమాండ్ చేశారు. పోలీసులు సర్పంచ్ మేఘరాజ్‌ను ముందస్తు అరెస్ట్ చేసి గంగాధర పోలీస్ స్టేషన్ లో ఉంచారు.

# ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్‌లో వేగం పెంచాలి

**వాహనాలు, హమాలీల సంఖ్యను మరింత పెంచాలి**

**ధాన్యం కొనుగోళ్లపై టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** జిల్లాలోని అన్ని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లు, అన్ లోడింగ్ లో మరింత వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ, అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాంలలో అన్ లోడింగ్ వేగవంతం చేయడం, ఆన్ లైన్ ట్యాబ్ ఎంట్రీ పురోగతి, తదితర అంశాలపై అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, పౌర సరఫరాలు, సహకార శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ, మెప్మా, రవాణా, తదితర శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సోమవారం ఉదయం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కొనుగోలు కేంద్రాల్లో తూకం ఉన్న బస్తాలను వెంటనే అపరెల్ పార్క్, రైస్ మిల్లులు, గోదాములకు తరలించేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. గన్నీ సంచులు, కొనుగోలు కేంద్రాల్లో చేస్తున్న ట్యాబ్ ఎంట్రీ, తదితర వివరాలు ఆరా తీశారు. కొనుగోళ్ళు పూర్తయిన కేంద్రాల నుంచి వాహనాలు, హమాలీలను అపరెల్ పార్క్ కు పంపించి, అన్ లోడింగ్ వేగవంతం చేయడంపై దృష్టి సారించాలని, వాహనాలను ఇతర కేంద్రాలను తరలించాలని సూచించారు. సాధ్యమైనంత త్వరగా కొనుగోళ్ళు సజావుగా పూర్తయ్యేలా చూడాలని ఆదేశించారు. ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లు సరిపడా వాహనాలు సమకూర్చేలా ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.

## అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలి

**ప్రజాపక్షం/రాజన్నసిరిసిల్ల:** ప్రజావాణిలో ప్రజలు సమర్పించిన అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అధికారులు బాధ్యతగా వ్యవహరించి ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. కాగా ప్రజావాణి మొత్తం 291 దరఖాస్తులు వచ్చాయి. డివిజన్ స్థాయిలో ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం తో పాటు సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవో కార్యాలయాల్లో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా రెవెన్యూ డివిజన్ల కార్యాలయాలలోనూ ప్రజావాణి కొనసాగుతుందని, స్థానిక ప్రజలు తమ అర్జీలు అందించాలని సూచించారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్జీ-3, ఎపిఎ ఏరియా ఉత్తమ ఉద్యోగులు వీరే



**ప్రజాపక్షం/రామగిరి:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల్లో ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేయడం జరిగినదని రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు ఒక ప్రకటన ద్వారా తెలిపారు.ఇందులో కొత్తగూడెంలో జరిగే సెంట్రల్ ఫంక్షన్ కు ఓసిపి1 నుండి అడిషనల్ మేనేజర్ బైరి రమేష్, ఎఎల్ పి నుండి సూపరిండెంట్ ఇంజనీర్ సి.హెచ్.బాలరాజు లు ఎంపికయ్యారని వీరిని కొత్తగూడెంలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించబడునని, అలాగే ఏరియా స్థాయి లో ఓసిపి2 నుండి ఇపి ఆపరేటర్ తటికంటి శ్రీనివాస్, ఏఎల్ పి గని నుండి ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ గాన్ల సురేష్ లు ఎంపిక కావడం జరిగినదని వీరిని స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణము నందు మంగళవారం నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సన్మానించడం జరుగుతుందని వారు తెలిపారు.

## అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్:** అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు.మంథని మండలం నాగారం గ్రామానికి చెందిన జి. లక్ష్మి తాను నాగారంలో కిరాయికి వింటూ కూలి పని చేసుకుంటూ జీవనం గడుపుతున్నానని,తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.పెద్దపల్లి మండలం అప్పన్న పేట గ్రామానికి చెందిన పద్మ ప్రస్తుతం తనకు రేషన్ దుకాణం ద్వారా సాధారణ కోట మాత్రమే లభిస్తుందని ఒంటరి మహిళలకు ప్రభుత్వం నిబంధనలు ప్రకారం నెలకు 35 కిలోల బియ్యం కార్డు కింద మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ విచారణ జరిపి అంత్యోదయ కార్డు అర్హత మేరకు మంజూరు చేయాలని అన్నారు.సుల్తానాబాద్ మండలం నారాయణరావు పల్లె గ్రామానికి చెందిన గంధం రాములు గ్రామంలోని హౌస్ నెంబర్ 554, లో నివాస గృహంలో ఎటువంటి నోటీసు ఇవ్వకుండా ప్రహరీ గోడను అక్రమంగా కూల్చేసారని దీనివల్ల 3,50,000 నష్టం జరిగిందని, దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎంపీడీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మే నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలను వెల్లడించిన ఆర్.జి-3 జి.ఎం



**ప్రజాపక్షం/రామగిరి :** మే నెల బొగ్గు ఉత్పత్తి, రవాణా వివరాలనురామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.వారు మాట్లాడుతూ మే నెలలో రామగుండం3 ఏరియాకు నిర్దేశించిన 3.20 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 3.68 లక్షల టన్నులు అనగా 115 శాతం బొగ్గు ఉత్పత్తి, తో పాటు, కంపనీ షావల్స్, ఆఫ్ లోడింగ్ కు నిర్దేశించిన 33.50 లక్షల క్యూబిక్ మీటర్ల ఓ.బి(మట్టి)వెలికితీత లక్ష్యానికి గాను, 33.78 లక్షల క్యూబిక్ మీటర్లు అనగా 101 శాతం ఓ.బి (మట్టి) వెలికి తీయడం జరిగిందని, అదేవిధంగా 5.76 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం జరిగిందన్నారు. తదుపరి గనులవారిగా ఉత్పత్తి వివరాలను తెలియజేస్తూ మే నెలలో ఓ.సి.పి1 గనికి నిర్దేశించిన 0.45 లక్షల టన్నుల లక్ష్యానికి గాను, 1.26 లక్షల టన్నులు అనగా 280 శాతం, ఓ.సి.పి2 గనికి నిర్దేశించిన 2.75 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 2.42 లక్షల టన్నులు అనగా 88 శాతం బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కూడా లక్ష్యానికి అనుగుణంగా బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయడానికి తగిన చర్యలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని కోరారు.రానున్న వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్త చర్యలను తూచ తప్పక పాటించాలని,ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సింగరేణి సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రత తో సాధించడానికి కృషి చేయాలన్నారు.

## ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం కోసం 30లోగా దరఖాస్తు



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు అర్హత కలిగిన మైనార్టీస్ విద్యార్థులు జూన్ 30లోగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసి, జూలై 31లోపు ఆన్ లైన్ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి కార్యాలయంలో సమర్పించాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి పి.నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్టర్ అండ్ కమీషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లాలోని మైనారిటీ (ముస్లింలు, క్రిస్టియన్, సిక్కు, బౌద్ధ, జైన్ మరియు పార్శీ) విద్యార్థులకు ముఖ్యమంత్రి ఓవర్సీస్ పథకం క్రింద స్కాలర్ షిప్/ఆర్థిక సహాయం కొరకు, డిగ్రీ మరియు ఇంజనీరింగ్ లో 60 శాతం మార్కులు ఉండి పోస్టు గ్రాడ్యుయేట్ చేయుటకు మరియు పి.జి. లో 60 శాతం మార్కులు వచ్చి డాక్టరేట్ చదువుటకు 2026 జనవరి 1 నుండి జూన్ 30,2026 వరకు విదేశీ యూనివర్సిటీలలో అడ్మిషన్ పొందిన మైనార్టీ విద్యార్థులు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తుదారుని కుటుంబ సంవత్సర ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని,అమెరికా, యూకే,ఆస్ట్రేలియా, కెనడా,సింగపూర్, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, న్యూజిలాండ్, దక్షిణ కొరియా దేశాలలోని యూనివర్సిటీలలో అడ్మిషన్ పొంది ఉండాలని,మిగతా అర్హత వివరాలకు వెబ్సైట్ చూడాలని సూచించారు. అర్హత కలిగిన మైనార్టీ విద్యార్థులు జూన్ 30, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు www.telanganaepass.cgg.gov.in వెబ్సైట్ లో దరఖాస్తు చేసుకొని, సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు మూడు జతల జిరాక్స్ ప్రతులను జూలై 31, 2026 సాయంత్రం 5:00 గంటల లోపు జిల్లా మైనారిటీస్ సంక్షేమ శాఖ, పెద్దపల్లి కార్యాలయంలో సమర్పించాలని కోరారు.ఎంపికైన విద్యార్థులకు 20 లక్షల రూపాయల ఉపకార వేతనము/ఆర్థిక సహాయం రెండు విడతలలో మరియు 60 వేల రూపాయల వరకు విమాన చార్జీలు చెల్లించబడతాయని,ఈ అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మైనార్టీస్ సంక్షేమ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి.. సంరక్షించాలి

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** వాతావరణ సమతుల్యత.. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని.. వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జూన్ 1 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు పర్యావరణ ఉత్సవాలలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం సమీపంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి గితె, జిల్లా అటవీ శాఖ అధికారి ఎస్ సత్యనారాయణ, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఎఫ్ఓ, జిల్లా అధికారులు, యువత, విద్యార్థులు మామిడి మొక్కలు నాటి.. నీటిని పోశారు. పర్యావరణ ఉత్సవాల కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమాల్లో అందరినీ భాగస్వామ్యం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పంచాయతీ అధికారి షరీఫ్ఫుద్దీన్, ఉద్యానవన శాఖ అధికారి శరత్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మే నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను వెల్లడించిన ఎపిఎ జిఎం

**ప్రజాపక్షం/రామగిరి:** మే నెల బొగ్గు ఉత్పత్తి వివరాలను అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు సోమవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. వారు మాట్లాడుతూ అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్ కు మే నెలలో నిర్దేశించిన 0.16 లక్షల టన్నుల లక్ష్యానికి గాను 0.17 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. ఉద్యోగులందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ సంస్థ నిర్దేశించిన లక్ష్యాలను భద్రతతో సాధించడానికి కృషి చేయాలని అన్నారు.

## గ్రామ పంచాయతీలో ఎంపిడిఓ పంచాయితీ!

**ప్రజాపక్షం/మల్లాపూర్:** గ్రామపంచాయతీ సర్పంచ్ గా ఎన్నికైనప్పటినుండి సంబంధిత శాఖకు చెందిన ఎంపీడీవో స్థాయి అధికారి తనను నానా ఇబ్బందులు గురి చేస్తూ మనోవేదనకు గురి చేస్తున్నాడని మల్లాపూర్ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మ ణ్ ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ కు శనివారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సర్పంచ్ గా తనకున్న అధికారాలను కాలరాస్తూ సదరు అధికారి ఎన్నో ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఒకే ప్రొసీడింగ్ పత్రాన్ని తనకు ఇచ్చిన మాదిరే గాని అధికార పార్టీకి చెందిన వ్యక్తులకు ఇస్తూ వివాదాలకు తెర లేపుతున్నాడని అట్టి అధికారిపై విచారణ చేపట్టాలని కలెక్టర్కు విన్నవించినట్లు తెలిసింది.బాధ్యత మరిచి ప్రవర్తిస్తున్న అధికారి పనితీరుతో ప్రజలకు సమాధానం చెప్పలేని స్థితిలో ఉన్నానని సమస్యను విన్నవించగా స్పందించిన జిల్లా కలెక్టర్ జిల్లా అత్యున్నత స్థాయి అధికారిని విచారణకు ఆదేశించి నివేదిక అందించాలని కోరినట్లు సమాచారం. కాగా గతంలో కూడా ఆ అధికారి ఇలాంటివి చేసి ఆది నుంచి మండలంలో వివాదస్పదుడుగానే కొనసాగుతున్నాడు.

## సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక



**ప్రజాపక్షం/చందుర్తి:** మండల కేంద్రం లోని సాయిబాబా ఆలయ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా మర్రి (షిరిడి) మల్లేశం, ఉపాధ్యక్షులుగా పిట్టల బాబు, కోశాధికారి గా ఉలిసే గిరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి గా అవిర్నేని సతీష్, సలహా దారులుగా పులి సత్తయ్య, మర్రి కృష్ణ, పొంచెట్టి తిరుమల్, రాజూరి బ్రహ్మాచారి,దారం రాంచంద్రం, పత్తిపాక వెంకటేశం లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఆలయ అభివృద్ధి కి కృషి చేస్తామన్నారు.

# నిరుపేద కుటుంబాలు మరణిస్తే ప్రభుత్వానికి పట్టదా



**ప్రజాపక్షం/మల్లాపూర్ :** మొగిలిపేట గ్రామంలో వ్యవసాయ పనికి కూలీలుగా వెళ్లి ట్రాక్టర్ బోల్తా పడి మహిళ కూలీలు మరణించి నాలుగు నెలలు గడిచినప్పటికీ ప్రభుత్వం కనీసం బాధిత కుటుంబాలకు భరోసా కల్పించలేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు సోమవారం బాధిత కుటుంబ సభ్యులతో కలిసి మొగిలిపేట గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. బాధిత కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ తమ కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి బాధలో ఉంటే పరామర్శ పేరుతో వచ్చి శోకసముద్రంలో ఉన్న మమ్మల్ని మరింతగా బాధపెట్టారని మాట్లాడారు. తమకు భరోసా కల్పించాలని జిల్లా స్థాయి అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని కనీసం ప్రభుత్వం నుండైనా సహాయం అందుతుందనుకుంటే దానికి కూడా తాము నోచుకోలేమా అనే విధంగా అధికారులు వ్యవహరించిన తీరు తమ కుటుంబాలను మనోవేదకనకు గురిచేసిందని బాధపడ్డారు. బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్ మాట్లాడుతూ బడా నాయకులు అని చెప్పుకునే అధికార పార్టీ నాయకులు కనీసం మరణించిన కుటుంబాలకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎక్స్రేషియా కూడా అందించలేరా అని ప్రశ్నించారు. ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో మృతి చెందిన కుటుంబాల పిల్లలు మాట్లాడిన తీరును చూస్తే స్థానికలను మరింతగా ఆలోచింపజేసింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వన తడుపుల నాగరాజు,మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ శరత్ గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జెల్లా ప్రసాద్, నాయకులు డీలర్ మల్లయ్య, తోట రాజారెడ్డి,మోకు ప్రవీణ్,వంగ రాజేష్,మోహన్ రెడ్డి వెంకట్ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు బాధిత కుటుంబాల సభ్యులు ఉన్నారు.

## ప్రజావాణిలో బార్ అసోసియేషన్ వినతి



**ప్రజాపక్షం /మెట్‌పల్లి :** మెట్‌పల్లి కోర్టు ఆవరణలో ఉన్న (ఎస్ఆర్ఎస్‌పి) భూమిని కోర్టుకు బదలాయించాలని కోరుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏలేటి రామ్‌రెడ్డి సోమవారం ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కోర్టు ఆవరణలో అదనపు భవనాల నిర్మాణానికి అవసరమైన స్థలం కొరత ఉనందున ప్రస్తుతం కోర్టు ప్రాంగణంలో అందుబాటులో ఉన్న 38 గుంటల ఎస్సారెస్పి భూమిని కోర్టుకు అప్పగించాలని ఆర్డీవోకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఆ భూమిని కోర్టుకు కేటాయించడం ద్వారా భవిష్యత్తులో న్యాయస్థాన విస్తరణకు అవకాశం ఏర్పడటంతో పాటు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కక్షిదారులు మరియు ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, కోశాధికారి బిగుల్లా శంకర్, సాంస్కృతిక కార్యదర్శి కాజీపేట స్రవంతి, ఈసీ సభ్యురాలు మాలేపు సంధ్యారాణి పాల్గొన్నారు.

## ట్రాక్టర్‌పై నుండి పడి వ్యక్తి మృతి

**ప్రజాపక్షం / సారంగాపూర్ :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం పోతారం గ్రామంలో గల ఇటుకబట్టీలో పని చేస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ఫకీర నాగ్ అనే వ్యక్తి ఇటుకబట్టీ కి చెందిన ట్రాక్టర్ ఎక్కి పోతారం వైపు వెళ్తుండగా ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ గండికోట నరేష్ అతివేగంగా నడపడంతో రేచపల్లి వద్ద ఫకీర నాగ్ కింద పడిపోయాడు. తలకు తీవ్ర గాయం కావడంతో చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. మృతుని తండ్రి రమే నాగ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సారంగాపూర్ ఎస్సై పి. గీత తెలిపారు.

## జీవో నెంబర్ 17 ను వెంటనే రద్దు చేయాలి

ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ జేఏసీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి కొంకటి శేఖర్




**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రకటించిన జీవో నెంబర్ 17 ను వెంటనే రద్దు చేయాలని ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనారిటీ కాంట్రాక్టర్స్ జేఏసీ ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ కొంకటి శేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గురుకుల పాఠశాల పూర్వ విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రుల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన సరుకులను విద్యను వసతులను అందే విధంగా తయారు చేస్తే నేడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు అంటేనే కొన్ని వర్గాల చేతిలో గుత్తాధిపత్యం అనే విధంగా వ్యవహరిస్తూ జీవో నెంబర్ 17 తెచ్చి బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల్లో ఎదుగుతున్న వ్యక్తులను చూసి ఓర్వలేక పోతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే పురుగుల అన్నం, నీళ్ల చారు అనే నానుడినీ కొనసాగించే విధంగా రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తుంటే అందుకు వంత పాడే విధంగా రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ భజన చేస్తున్నారని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతాయుతంగా రాజ్యాంగ బద్ధంగా అన్ని వర్గాలకు ఉపయోగపడే విధంగా వ్యవహరించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక దాదాపు ఫుడ్ పాయిజన్ కు గురై 130మంది గురుకుల విద్యార్థులు చనిపోయారన్నారు. దీనిపై ఎవరు స్పందించిన దాఖలాలు లేవన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరిచి అన్ని వర్గాల ప్రయోజనం కోసం ఆలోచించాలని లేని పక్షంలో ప్రభుత్వం మెడలు వంచైనా జీవో నెంబర్ 17 రద్దు చేసే వరకు క్షేత్రస్థాయిలో ఉద్యమాల్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్వి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్,గుండు ప్రేమ్ కుమార్,పొన్నాల నర్సింలు,శాగ దేవేందర్, లింగంపల్లి మధూకర్ పాల్గొన్నారు.

## గ్రామస్తుల సౌకర్యార్థం బాడీ ఫ్రీజర్ అందజేత




**ప్రజాపక్షం/రాయికల్ :** మండలం లోని రామాజీపేట గ్రామానికి చెందిన విశ్రాంత గ్రామ కార్యదర్శి ఎనుగంటి రాములు యొక్క కుమారుడు ఎనుగంటి జగన్,వ్వారి తాత " నానమ్మల జ్ఞాపకార్థంగా బాడీ ఫ్రీజర్ కొనుగోలు చేసి గ్రామస్తుల,ఇతర ప్రజల సౌకర్యార్థం సోమవారం మాజీ మంత్రి టీ.జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ చేతుల మీదుగా రామాజీపేట గ్రామ పంచాయతీ కార్యదర్శి కి,ఉప సర్పంచ్,వార్డు సభ్యులకు అందజేసారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి,జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ వసంత మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సేవ భావంతో ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని వారు అన్నారు.గ్రామాల్లో యువత సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని,మానవ సేవయే మాధవ సేవ అని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి బంథారపు మహేష్,ఉప సర్పంచ్ ఇద్దాం సుధీర్ రెడ్డి,దాత ఎనుగంటి రాములు,మాజీ సర్పంచులు వాసరి రవి,దశమందం వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ జకిలేటి హరీష్ రావు,వార్డ్ సభ్యులు చిలివేరి జల,ఏనుగంటి లావణ్య,మర్రి కళ్యాణి,కంటే భూమేష్, తోట్లే విష్ణు గ్రామ నాయకులు కోలరాజు, అనుపురం సత్యం గౌడ్,దుగ్యాల రమాపతిరావు,యాచమననేని సంతోష్ రావు,లక్ష్మి పతి రావు,రాజేశ్వర్ రావు,ఏనుగంటి రవి,మండల నాయకులు బర్కాం మల్లేశం, ఎలిగేటి అనిల్ కుమార్, గోపి రాజారెడ్డి, మహిపాల్ రెడ్డి, నాగరాజు,రాకేష్ నాయక్,మహిళ సంఘాల సభ్యులు, గ్రామ యూత్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## దర్గాలో ప్రార్థనలు చేసిన జిల్లా జడ్జి



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన జిల్లా జడ్జి నసీమా సుల్తానా పెద్దపల్లి మండలం రాఘవపూర్ లో గల ప్రముఖ దర్గా అయిన మీరా షా వలి వద్ద ప్రత్యేక ప్రార్థనలను చేశారు. నాగర్ కర్నూల్ లో జిల్లా జడ్జిగా పనిచేస్తున్న నసీమ సుల్తానా తమ కుటుంబ సభ్యులతో వచ్చి దర్గా మీరా షా వలి దగ్గర ప్రత్యేక ఫాతిహా అనంతరం స్వామివారికి పూల చాదర్ ను సమర్పించారు. అలాగే పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సులేమాన్ ఖాన్, అయాన్ ఖాన్, ఖాజ,సలీం,జబ్బార్ ఖాన్,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

కలెక్టర్ రాజగౌడ్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్:** ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను త్వరగా పరిష్కరించాలని అధికారులను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజ గౌడ్ అదేశించారు.సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు,వినతులను స్వీకరించారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు మండలాల నుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు.అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 67 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోగాకు నిషేధ దినోత్సవం 2026 సందర్భంగా జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధికారులు, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చేత ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలి

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆయా జిల్లా అధికారులకు జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశించారు సోమవారం జిల్లా పోలీస్ కారాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 33 ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిరా ్యదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.

## రాయపట్నంలో ధాన్యం కొనుగోళ్లు పూర్తి

**ప్రజాపక్షం/ధర్మపురి :** జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం రాయపట్నం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా పగడ్బంధీగా, పారదర్శకంగా పూర్తి చేసినట్లు గ్రామ సర్పంచ్ రాందేని మొగిలి తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం గ్రామ పంచాయతీ పాలకవర్గం పక్షాన అధికారులను, కొనుగోలు కేంద్రం భాద్యులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రాయపట్నం గ్రామ సర్పంచ్ మొగిలి మాట్లాడుతూ ..ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ కొనుగోళ్లను సజావుగా నిర్వహించడంలో సంపూర్ణ సహకారం అందించిన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ కు పాలకమండలి పక్షాన ధన్యవాదాలు తెలుపుతున్నట్లు తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ కొనుగోళ్లు విజయవంతం చేసిన అధికారులకు, సూచనలు అందించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎస్.దినేష్,ఏఎంసి చైర్ పర్సన్ చిలుముల లావణ్యలకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ ఉప సర్పంచ్ చిలుక రామన్న పాల్గొన్నారు.

## స్వచ్ఛ గ్రామం – సురక్షిత జలవాయువే లక్ష్యం



**ప్రజాపక్షం/మందమర్రి:** గ్రామాభివృద్ధికి పరిశుభ్రమైన పరిసరాలు ఎంతో అవసరమని, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పొన్నారం గ్రామ సర్పంచ్ పెంచాల మధు తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో సోమవారం ''స్వచ్ఛ గావ్ – సురక్షిత్ జలవాయు'' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వా రా అంటువ్యాధులను నివారించవచ్చన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణహిత ప్రత్యామ్నాయాలను ఉపయోగించాలని సూ చించారు. భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి సంరక్షించాలని, గ్రామంలో స్వచ్ఛతతో పాటు పచ్చదనం పెంపొందించడ ం ద్వారా ఆరోగ్యకరమైన జీవన వాతావరణా న్ని నిర్మించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ అమృత, జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఫెల్ రెడ్డి, గ్రా మ పెద్దలు, మహిళలు, యువకులు, వి ద్యార్థులు పాల్గొన్నారు.

## రాళ్లవాగు బ్రిడ్జి నిర్మాణ పనులు నిలిపివేయాలి



**ప్రజాపక్షం/మంచిర్యాల:** మంచిర్యాల పట్టణ ంలోని అమరవీరుల స్థూపం వద్ద రాళ్లవాగుపై చేపడుతున్న వంతెన నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి డిమాండ్ చేశారు. రాళ్లవాగుపై వంతెన నిర్మాణ పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సన్ సిటీ కాలనీ వాసులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాళ్లవాగుపై భారీ ఎత్తున బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం వలన సన్ సిటీలో నివాసం ఉంటున్న 200లకు పైగా కుటుంబాలకు రోడ్డు సదుపాయం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో ఇంత భారీ వంతెన అవసరం లేనప్పటికీ స్థానిక ఎమ్మెల్యే కమీషన్ల కోసం నిర్మాణం చేపడుతున్నారని ఆరోపించారు. కార్మెల్ స్కూల్ వద్ద రాళ్లవాగుపై ఎలాగైతే బ్రిడ్జి నిర్మాణం చేపట్టారో, అదే ఎత్తుతో ఇక్క డ కూడా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాం డ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి స్థానిక ప్రజలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో బాధిత కుటుంబాలతో కలిసి మున్సిపల్ కార్యాలయం ఎదుట ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమిరిశెట్టి రాజ్ కుమార్, రంగ శ్రీశైలం, కస్తూరి నాగరాజు, మెట్టుపల్లి జయ రామ రావు, నాంపల్లి శ్రీనివాస్, అడే ప్రేమ్ సింగ్, నాగుల రాజన్న, తుల పెద్దన్న, రాజబాబు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భూగర్భ గనుల్లో 96 శాతం బొగ్గు ఉత్పత్తి



**ప్రజాపక్షం/శ్రీరాంపూర్:** శ్రీరాంపూర్ ఏరియాలోని భూగర్భ గనులు మే నెలలో 96 శాతం ఉత్పత్తిని సాధించాయని జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. సోమవారం జనరల్ మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మే నెల మొత్తం ఉత్పత్తి లక్ష్యం 5,47,500 టన్నులకు గాను 3,16,447 టన్నులు సాధించినట్లు చెప్పారు. ఇందులో భూగర్భ గనుల వారీగా ఆర్కె 5 గని 100 శాతం, ఆర్కె న్యూటెక్ మైన్ 101 శాతం, ఎస్ఆర్పి 1 గని 118 శాతం ఉత్పత్తి సాధించాయన్నారు. ఎస్ఆర్పి 3, ఆర్కె 7 గనులు 96 శాతంతో స్వల్ప దూరంలో నిలవగా, ఐకె1ఎ 85 శాతంతో వెనకబడిందని వివరించారు. ప్రైవేట్ కాంట్రాక్ట్ ఒప్పంద సమస్యల కారణంగా ఓపెన్ కాస్ట్ గనుల్లో ఆశించిన స్థాయిలో ఉత్పత్తి జరగలేదని పేర్కొన్నారు. శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ గనిలో జూన్ 3 నుండి మరొక ప్రైవేట్ కాంట్రాక్టు ప్రారంభం కానుండటంతో ఉత్పత్తి పెరుగుతుందని, ఐకె ఓపెన్ కాస్ట్ గనికి సైతం టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. 20262027 ఆర్థిక సంవత్సరానికి యాజమాన్యం నిర్దేశించిన 64 లక్షల 30 వేల టన్నుల లక్ష్య సాధనకు ముందస్తు ప్రణాళికలతో కృషి చేస్తున్నామని వెల్లడించారు. కారుణ్య నియామకాల ప్రక్రియ ద్వారా శ్రీరాంపూర్ ఏరియాలో మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగుల వారసులకు 3,896 మందికి ఉద్యోగాలు కల్పించామని జనరల్ మేనేజర్ తెలిపారు. 283 మంది ఉద్యోగులకు ఎల్ఎస్పి, 23 మందికి ఎంఎంసీ చెల్లింపులు చేశామన్నారు. ఉద్యోగ విరమణ పొందిన 9,757 మందికి సిపిఆర్ఎంఎస్ క్రింద మెడికల్ కార్డులు అందజేశామని చెప్పారు. జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉదయం జరిగే తెలంగాణ రన్, ర్యాలీతో పాటు సాయంత్రం ప్రగతి స్టేడియంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం ఎన్ సత్యనారాయణ, డిజిఎం ఎస్ అనిల్ కుమార్, రాజన్న, సీనియర్ పీఓ ఎస్ సురేందర్ పాల్గొన్నారు.

# నూతన ఎఇఒగా రాజశేఖర్ బాధ్యతల స్వీకరణ



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా మదిర రాజశేఖర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నిర్వహించిన సాధారణ బదిలీలలో భాగంగా ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ముత్యం తిరుపతి కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు బదిలీ కాగా, చెన్నూర్ క్లస్టర్ నుండి బదిలీపై వచ్చిన రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. రాజశేఖర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తానని చెప్పారు. ప్రభుత్వ వ్యవసాయ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి కృషి చేస్తానని వివరించారు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. అనంతరం బదిలీపై వెళ్తున్న ముత్యం తిరుపతిని అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. మందమర్రి ప్రాంతంలో ఆయన అందించిన సేవలు, రైతులతో ఏర్పరచుకున్న సత్సంబంధాలు ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో దొంగల బెడద నివారించాలి



**ప్రజాపక్షం/మందమర్రి:** మందమర్రి ఏరియా సివిల్ డిపార్ట్మెంట్ పరిధిలోని ఫిల్టర్ బెడ్ ప్రాంతాల్లో పెరుగుతున్న దొంగతనాల బెడదను అరికట్టేందుకు యాజమాన్యం తక్షణ చర్యలు చేపట్టాలని ఎఐటియుసి నాయకులు బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కార్మికులను నేరుగా కలుసుకుని వారి సమస్యలు తెలుసుకున్న నాయకులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ కెకె 3 ఫిల్టర్ బెడ్, చెత్తలాపూర్ ఫిల్టర్ బెడ్ ప్రాంతాలు అటవీ ప్రాంతాలకు సమీపంలో ఉండటంతో రాత్రి వేళల్లో దొంగల సంచారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న సిబ్బంది భద్రతపై ఆందోళన నెలకొంటోందని, ఈ ప్రాంతాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టి గస్తీని కట్టుదిట్టం చేయాలని కోరారు. సివిల్ డిపార్ట్మెంట్లో అనేక పోస్టులు ఖాళీగా ఉండటంతో ప్రస్తుతం విధుల్లో ఉన్న కార్మికులపై అదనపు పనిభారం పడుతోందని తెలిపారు. ఖాళీల కారణంగా పనుల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని నాయకుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలపై స్పందించిన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకులు కార్మికుల భద్రతతో పాటు శాఖ అభివృద్ధికి సంబంధించిన అంశాలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్మికుల సంక్షేమం, భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని స్పష్టం చేశారు. సివిల్ డిపార్ట్మెంట్ ఖాళీలను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు భీమనాధుని సుదర్శన్, కల్వల శ్రీనివాస్, గోవిందుల శ్రీనివాస్, కార్మికులు పాల్గొన్నారు.

# ముందస్తు అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం



**ప్రజాపక్షం/జన్నారం:** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జన్నారం మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడాన్ని బిఆర్ఎస్ జన్నారం మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్దన్ తీవ్రంగా ఖండించారు. ఆసిఫాబాద్ జిల్లా ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నియంతృత్వ ధోరణిని అవలంబిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, ప్రజలు, విపక్షాలు ప్రశ్నిస్తాయనే భయంతోనే ముందస్తు అరెస్టులు చేస్తున్నారని విమర్శించారు. ప్రజా సమస్యలపై గళమెత్తే విపక్ష నాయకులను పోలీస్ స్టేషన్లలో నిర్బంధించి పర్యటనలను విజయవంతం చేసుకోవాలని చూడటం పాలకుల చేతకానితనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఈ ముందస్తు అరెస్టులలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఫజల్ ఖాన్, పొనకల్ పట్టణ అధ్యక్షులు బాలసాని శ్రీనివాస్ గౌడ్, వొల్లాల నర్సాగౌడ్, యువ నాయకులు బాదావత్ సాయికిరణ్, పురుషోత్తం, ఐలవేణి రవి, కొండూకురు రాజు, ప్రశాంత్ గౌడ్ ఉన్నారు.

## బలరామ అవార్డు అందుకున్న దేవాపూర్ చిన్నారి సంస్కృతి



**ప్రజాపక్షం/కాసిపేట:** మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన చిన్నారి కళావేనా సంస్కృతి అయోధ్యలో నిర్వహించిన జాతీయ స్థాయి కార్యక్రమంలో బలరామ అవార్డు అందుకుంది. లంభోదర కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ లెవల్ మ్యూజిక్ అండ్ డాన్స్ ఫెస్టివల్ – అయోధ్య రామ్‌లల్లా నృత్యాభిషేకం–2026 కార్యక్రమంలో సంస్కృతికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. మందమర్రికి చెందిన శ్రీ సాయి నాట్య కళా నిలయం శిక్షకురాలు అశ్విని ఆధ్వర్యంలో ఆమె నృత్య ప్రదర్శనలో పాల్గొంది. ఓరియంట్ కార్మికుడు కళావేనా శ్రావణ్‌కుమార్, లలిత దంపతుల కుమార్తె అయిన సంస్కృతి ఇప్పటికే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించింది. దేవాపూర్ డీఏవీ జ్ఞానమందిర్ పాఠశాలలో చదువుతున్న ఆమె, గత ఏడాది డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించిన కూచిపూడి కళా వైభవం–2 కార్యక్రమంలో పాల్గొంది. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుండి 5,700 మంది కూచిపూడి కళాకారులు ఒకే వేదికపై ఒకే బృందంగా ప్రదర్శన ఇవ్వడంతో గిన్నిస్ వరల్డ్ రికార్డు నమోదైంది. జాతీయ స్థాయిలో అవార్డు అందుకున్న సంస్కృతిని స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు అభినందించారు.

## ఎఇఒ అక్రముల్లకు ఘన వీడ్కోలు




**ప్రజాపక్షం/జన్నారం:** జన్నారం మండలంలోని దేవునిగూడ నుండి సింగరాయిపేటకు బదిలీపై వెళ్తున్న వ్యవసాయ విస్తరణ అధికారి సయ్యద్ అక్రముల్లకు దేవునిగూడ గ్రామంలో ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు. సర్పంచ్ రాజేష్ ఆధ్వర్యంలో గ్రామ రెడ్డి సంఘం, బిసి సంఘం, గ్రామ పంచాయతీ ప్రతినిధులు ఆయనను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని రైతులకు చేరవేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారి సయ్యద్ అక్రముల్ల విశేష కృషి చేశారని తెలిపారు. పంట మార్పిడి విధానాలపై అవగాహన కల్పించడం, ఆయిల్ పామ్ సాగుకు రైతులను ప్రోత్సహించడం ద్వారా రైతుల అభ్యున్నతికి తోడ్పడ్డారని కొనియాడారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ వ్యవసాయ సలహాలు, సూచనలు అందించారని పేర్కొన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా దేవునిగూడ ప్రాంత రైతులకు ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవునిగూడ, లోతొర్రే గ్రామాల సర్పంచులు రాజేష్, శంకర్, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు, సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వారసంతలో అంబలి పంపిణీ



**ప్రజాపక్షం/కౌటాల:** కౌటాల వారసంతలో మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో సోమవారం అంబలి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు చల్లదనాన్ని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. వారసంతకు వచ్చిన ప్రజలు, వ్యాపారులు అంబలిని స్వీకరించి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా నిర్వాహకులు సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మె విరమించిన విఓఎలు



**ప్రజాపక్షం / దిలావర్‌పూర్ :** మండలంలో పనిచేస్తున్న విఓఎలు 14 రోజులుగా కొనసాగిస్తున్న సమ్మె రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమెమ విరమిస్తున్నట్లు ఎపిఎం బోస్‌కు సమ్మె విరమణ పత్రం అందజేసి సోమవారం రోజున విధులలో చేరారు. రాష్ట్ర కమిటీ సీతక్క నివాసంలో వినతిపత్రం ఇవ్వడంతో సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి మీయొక్క డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇవ్వడంతో రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సమ్మె విరమిస్తున్నట్లు తెలిపారు.

## పిప్రి పంచాయతీ సెక్రెటరీకి సన్మానం



**ప్రజాపక్షం / లోకేశ్వరం :** లోకేశ్వరం మండలంలోని పిప్రి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వర్తించి బదిలీపై వెళ్తున్న శ్రీహరికి ఘనంగా సత్కారం నిర్వహించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కండెల అనితా, అశోక్, ఉప సర్పంచ్ రాజ మణి, సాయన్న, విడిసి చైర్మన్, లోలం జీవరత్నం, అంగన్‌వాడి టీచర్స్, ఆశావర్కర్లు, రేషన్ డీలర్ విడిసి సభ్యులు గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా నూతన సిపిఓగా గంగారెడ్డి

**ప్రజాపక్షం /నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా సిపిఓ పొద్దుటూరి గంగారెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతవరకు ఇక్కడ సిపిఓగా పనిచేసిన జీవరత్నం పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానం ఖాళీ అయింది. ఈ నేపథ్యంలో, ప్రస్తుతం ఇదే కార్యాలయంలో స్టాటిస్టికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న గంగారెడ్డికి సిపిఓగా పూర్తి అదనపు బాధ్యతలను అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నూతన సిపిఓ గంగారెడ్డి సోమవారం జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిశారు. కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెల్పగా కలెక్టర్ ఆయనకు అభినందనలు తెలిపి విధుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళిక శాఖ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రీన్ బడ్జెట్‌తో పచ్చదనానికి పెద్దపీట

### మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి

**ప్రజాపక్షం / నిర్మల్ రూరల్ :** నిర్మల్ మున్సిపల్ బడ్జెట్‌లో పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రత్యేకంగా గ్రీన్ బడ్జెట్ ప్రవేశపెట్టామని మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి తెలిపారు. పర్యావరణ పరిరక్షణ, పట్టణ సుందరీకరణ కోసం మున్సిపల్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. సారంగాపూర్ మండలం చించోలి (బి) గ్రామ సమీపంలోని గండిరామన్న అర్బన్ పార్కులో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అటవీశాఖ సిబ్బందితో కలిసి ఆయన పార్కును సందర్శించారు. అనంతరం వైస్ చైర్మన్ మాట్లాడుతూ, చెట్ల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలపై ప్రజల్లో ఇప్పటికే విస్తృత అవగాహన ఏర్పడిందన్నారు. నిర్మల్ పట్టణంతో పాటు శివారు ప్రాంతాల్లో పండ్ల, పూల మొక్కలను పెద్ద ఎత్తున నాటేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. పట్టణానికి ఆనుకొని అటవీ ప్రాంతం ఉండటం స్థానికుల అదృష్టమని ఆయన అభిప్రాయపడ్డారు. పట్టణంలో కోతుల సమస్య కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు



న్నారని, అనేక కుటుంబాల్లో మంకీ బైట్ (కోతికాటు) ఇంజక్షన్లు తీసుకున్న వారు ఉన్నారని గణేష్ చక్రవర్తి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య పరిష్కారానికి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో కోతులను పట్టుకుని దూర ప్రాంత అటవీ ప్రాంతాల్లో వదిలివేస్తున్నామని తెలిపారు. కోతుల కుటుంబ నియంత్రణ చర్యల కోసం కొన్ని కోతులను అటవీ శాఖకు అప్పగిస్తున్నాం, వీటికి చికిత్స చేసిన అనంతరం స్థానిక సమీప ప్రాంతాల్లో కాకుండా, సుదూర అటవీ ప్రాంతాల్లో విడిచిపెట్టాలి. ఈ కార్యక్రమంలో నిర్మల్ ఎయంసి చైర్మెన్ సోమ భీంరెడ్డి, నిర్మల్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, భైంసా ఎఎంసి చైర్మెన్ సిందే ఆనంద్‌రావు పాటిల్, సారంగాపూర్ ఎయంసి చైర్మెన్ అబ్దుల్ హాదీ, పలువురు కౌన్సిలర్లు, అటవీ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్మల్ పరిసర ప్రాంతాల్లో సినిమా షూటింగ్స్

### దర్శకుడు గోలి రామకృష్ణ



**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** గమా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై శిరీష సమర్పణలో, గోలి రామకృష్ణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న నూతన చిత్రం షూటింగ్ నిర్మల్ పరిసర ప్రాంతాల్లో శరవేగంగా జరుగుతోంది. జిల్లాలోని వడ్యాల, నిర్మల్ పట్టణ పరిసర ప్రాంతాలలో ప్రస్తుతం చిత్రీకరణ జరుపుతున్నట్లు దర్శకుడు గోలి రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. నిర్మల్ జిల్లాలో ఎంతోమంది ప్రతిభావంతులైన కళాకారులు ఉన్నారని దర్శకుడు పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఆడిషన్స్ నిర్వహించి ఇక్కడి నటీనటులను ఎంపిక చేశామని, వారిలో ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికితీసేలా ఈ చిత్రంలో మంచి అవకాశాలు కల్పించామని ఆయన వివరించారు. ప్రస్తుతం నిర్మల్‌లోని సోఫీనగర్ గ్యారేజి బ్యాక్‌డ్రాప్‌లో కీలకమైన యాక్షన్ సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. స్టంట్ మాస్టర్ సతీష్ మాస్టర్ ఆధ్వర్యంలో హీరో, విలన్ల మధ్య వచ్చే భారీ ఫైట్ సీన్‌ను ఇక్కడ షూట్ చేస్తున్నట్లు చిత్ర యూనిట్ తెలిపింది. ఈ చిత్రంలో శిరీష కుమారి, భాగ్యరెడ్డి, బాలకృష్ణ, స్వాతి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. కోప్రొడ్యూసర్‌గా గోలి బాలకృష్ణ, సంతోష్ కృష్ణన్ వ్యవహరిస్తుండగా కోడైరెక్టర్‌గా రవికుమార్,కెమెరామెన్‌గా అశోక్ కనకాల బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ షూటింగ్ కార్యక్రమంలో స్థానిక ఆర్టిస్టులు కొప్పుల చిన్నయ్య, డిఎల్‌ఎన్ చారి జన్ను అనీల్, గుండారాజ్ తదితరులు పాల్గొని తమ పాత్రల చిత్రీకరణ

# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

### ఎస్‌పి డా.జి. జానకీ షర్మిల

**ప్రజాపక్షం / నిర్మల్ టౌన్ :** ప్రజల సమస్యలకు పారదర్శకంగా, తక్షణమే పరిష్కారం చూపడమే లక్ష్యంగా నిర్మల్ జిల్లా పోలీసు శాఖ పనిచేస్తోందని జిల్లా ఎస్‌పి డా.జి.జానకీ షర్మిల పేర్కొన్నారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో భాగంగా ఆమె జిల్లాలోని వివి ధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులను స్వీకరించారు. బాధితుల సమస్యలను ఓపికగా విన్న ఎస్‌పి వారి సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. బాధితులకు చట్టపరంగా అం దాల్సిన సహాయాన్ని త్వరితగతిన అందిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్‌పి మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. పోలీస్ స్టేషన్లకు వచ్చే ఫిర్యాదుదారులతో సిబ్బంది, అధికారులు మర్యాదపూర్వకంగా ప్రవర్తిం చాలని స్పష్టం చేశారు. వినతులను స్వీకరించి, అవస రమైతే క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి బాధితులకు చట్ట ప్రకారం



న్యాయం చేయాలని సూచించారు. గ్రీవెన్స్ డేలో వచ్చే ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్ వ్యవస్థలో పొందు పరుస్తున్నామని, అవి ఏ మేరకు పరిష్కారమయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని ఎస్‌పి తెలిపారు. ప్రజలు నేరుగా తమ సమస్యలను మా దృష్టికీ తీసు కురావడం ద్వారా వాటిని సాధ్యమైనంత త్వరగా పరి ష్కరించే అవకాశం కలుగుతుందన్నారు. సమస్యల పరిష్కారంలో ఏ లాంటి ఆలస్యం జరగకుండా చూస్తాం, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా పారదర్శక విధా నంలో చర్యలు తీసుకోవడమే నిర్మల్ పోలీస్‌ప్రథమ కర్తవ్యమని ఆమె ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## విఓఎల డిమాండ్లు పరిష్కరించాలి

### బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, సర్పంచ్ కందగట్ల రాంచందర్

**ప్రజాపక్షం/ఎడపల్లి:** తమ న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండల కేంద్రంలో విఓఎలు చేపట్టిన నిరసన దీక్షకు భారతీయ జనతా పార్టీ తమ పూర్తి మద్దతు ప్రకటించింది.సోమవారం విఓకల దీక్షా శిబిరాన్ని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు, ఎడపల్లి సర్పంచ్ కందగట్ల రాంచందర్ సందర్శించి, వారికి సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా కందగట్ల రాంచందర్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో కీలక పాత్ర పోషిస్తున్న విఓఎలకు కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగ భద్రతతో పాటు ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతమున్న కాంట్రాక్ట్ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, వారి సర్వీస్‌ను క్రమబద్ధీకరించి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు భట్టు రాజు, నాయకులు గంగాధర్, లక్ష్మ ణ్ గౌడ్, శివ చైతన్య, నిశాంత్ యాదవ్, వార్డు సభ్యులు దండి శంకర్, అనిరుధ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో ఆదివాసీల పోరాటాన్ని ఆపలేరు



**ప్రజాపక్షం/ తలమడుగు:** కుమ్రం భీం కాలనీ వాసుల ఇళ్ల పట్టాల కోసం చేస్తున్న పోరాటాన్ని పోలీసు అరెస్టులతో ఆపలేరని తుడుం దెబ్బ డివిజన్ ప్రధాన కార్యదర్శి కుమ్ర జ్ఞానేశ్వర్ అన్నారు. హైదరాబాద్‌లో శాంతియుత ధర్నాకు బయలుదేరిన తమను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేయడాన్ని ఆయన ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ఆదివాసీలకు ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇటువంటి అణచివేత చర్యలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు గోడం భుజంగరావు, దుర్వానరేందర్, దత్తు, తులసీరామ్ ఉన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలకు మజ్జిగ పంపిణీ



**ప్రజాపక్షం/ఉట్నూర్:** లోక ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి హాజరైన ప్రజలకు మజ్జిగ పంపిణీ చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కలిగించే ఉద్దేశంతో ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు పద్మజ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు ప్రారంభించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే లోక ఫౌండేషన్ సామాజిక బాధ్యతను అభినందించారు. ఫౌండేషన్ నిర్వాహకురాలు పద్మజ మాట్లాడుతూ.. భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజావాణికి విచ్చేసిన సుమారు 300 మంది గిరిజన దరఖాస్తుదారులతో పాటు 50 మంది అధికారులు, సిబ్బంది మజ్జిగను స్వీకరించారు.

## అడవుల పరిరక్షణ అందరి బాధ్యత: న్యాయవాది శంకర్

**ప్రజాపక్షం / బోథ్ :** బోథ్ మండలం పట్నాపూర్ గ్రామ పంచాయతీలో బోథ్ అటవీ శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా న్యాయవాది పంద్రం శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణమును కాపాడటం అందరి బాధ్యత అని తెలిపారు. అడవి ప్లాస్టిక్ నివారణ, అటవీ హక్కుల గురించి గ్రామస్తులకు తెలిపారు. ఎఫ్.బి.ఓ. నాగోరావు మాట్లాడుతూ అడవిలో దొరికే ఇప్పపువ్వు, తునికాకు సేకరిస్తూనే అటవీ సంపదను పరిరక్షణ చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంద్రం సుగుణ ఎస్పీలు వసంతరావు, బీట్ ఆఫీసర్స్ అనీల్, రాజేశ్, రాజేశ్వరి, నాగోరావు, సెక్రెటరీ మితున్ సర్కడి అడెం, భీంరావు, మాజీ సర్పంచ్ గోపాల్, మహిళలు గ్రామస్తులు ఉన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు

**ప్రజాపక్షం / ఖానాపూర్ :** ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభం అయినవని కళాశాల ప్రిన్సిపాల్ ఆనందం తెలిపారు. కళాశాలలో ఎంపిసి, బైపిసీ, సిఇసి, హెచ్ఇసి తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో సీట్లు ఉన్నాయని, హెచ్ఈసి , ఉర్దూ మీడియం అదే విధంగా వొకేషనల్‌లో ఓఏ , ఇటీ, ఏసిపి లో సీట్లు ఉన్నాయని, కళాశాలలో విశాలమైన తరగతి గదులతో పాటు అనుభవజ్ఞులైన అధ్యాపకులు, డిజిటల్ బోర్డులు, ప్రత్యేక ప్రయోగశాలలు, లైబ్రరీ సౌకర్యం ఉందని, విద్యార్థులకు ఉచిత విద్యతోపాటు, ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్‌షిప్, ఉదయం అల్పాహారంతో పాటు ఉచిత మధ్యాహ్న భోజన సదుపాయం కూడా అందుబాటులో ఉంటుందని, కాబట్టి విద్యార్థులు తప్పకుండా కళాశాలలో అడ్మిషన్ తీసుకోవాలని, తల్లిదండ్రులు పిల్లలు చదువుకునేలా ప్రోత్సహించి అడ్మిషన్ చేయించాలని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## భీమదేవరపల్లి గ్రామంలో బెల్ట్ షాపుల నిషేధం

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** భీమదేవరపల్లి గ్రామపంచాయతీ లో సోమవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో భీమదేవరపల్లి గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని యువత తప్పుదోవ పట్టకుండా ఉండేందుకు గ్రామంలోని బెల్ట్ షాపులని బంద్ చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేయడమైనది. ఈ యొక్క సమావేశంలో సర్పంచ్ మాచర్ల కుమారస్వామి, ఉప సర్పంచ్ శనిగరం అయిలయ్య ,కార్యదర్శి రాజు, వార్డు సభ్యులు ప్రేమలత, సదానందం, శ్రీనివాస్ రెడ్డి, పోలు అశోక్, సాగంటి వెంకటేశ్వర్లు ,బొల్లంపల్లి శ్యామ్, విజయ, సంధ్య పాల్గొన్నారు.

## తడిచెత్త పొడి చెత్త బుట్టలను ఉపయోగించాలి

**ప్రజాపక్షం / వేలేరు :** తడిచెత్త పొడిచెత్త బుట్టలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని గ్రామపంచాయితీ సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామంలోని ప్రతిఒక్కరూ పలు రకాల చెత్త బుట్టలలో తడిచెత్త,పొడి చెత్త,వేరే ఇతర చెత్తను వివిధ బుట్టలలో వేయాలని సూచించారు ఇలా తడిచెత్త పొడి చెత్త వేయడం వలన కంపోస్టు ఎరువులను తయారీకి ఉపయోగం వచ్చునని తెలిపారు కార్యక్రమంలో సర్పంచ్ బిల్ల యాదగిరి,ఉపసర్పంచ్ కోడూరి శ్రీకర్, కార్యదర్శి సంపత్ వార్డు సభ్యులు సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పశువైద్యాధికారి డాక్టర్ రణధీర్‌రెడ్డి సేవలు



**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలో పశువైద్యాధికారి డాక్టర్ నోముల రణధీర్‌రెడ్డి సేవలు చిరస్మరణీయమని సర్పంచ్‌లు జోడుముంతల కిరణ్,హనుమకొండ మనోజ్‌కుమార్‌లు అన్నారు.సోమవారం వేలేరు మండలకేంద్రంలోని పశువైద్యశాలలో దాదాపుగా 15 సంవత్సరాలుగా సేవలు చేసిన ఆయన ప్రభుత్వ సాధారణ బదిలీలో బాగంగా వేలేరు నుండి కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలానికి బదిలీ ఐన సందర్భంగా పలువురు నేతలు,రైతులు యువకులు ఆయనకు ఘనంగా పుష్ప గుచ్చం అందించి శాలువాతో సన్మానం చేసి కన్నీటి పర్యంతమయ్యారు.ఈసందర్భంగా పలువురు నేతలు మాట్లాడుతూ ప్రతిఒక్క రైతును ఆప్యాయంగా పలకరించి వారి యొక్క యోగక్షేమాలను అడిగి పశువులకు చికిత్సను అందించి దాదాపుగా గ్రామాలలో వేలాది పాడి సంపదను పెంపొందించేశారని కొనియాడారు ఆయన తదనంతరం గ్రామాలలోని పాడి పశువుల పరిస్థితి ఏమౌతోందనే ప్రశ్న తలెత్తుతోందని అంటున్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌లు జోడుముంతల కిరణ్, హనుమకొండ మనోజ్, మాజీసర్పంచ్ విజయపురి మల్లికార్జున్, ఆదరి చిన వెంకన్న, పొద్దు అమర్‌సింగ్ పాల్గొన్నారు.

# షైన్ స్టూడియో బ్యానర్‌పై సినిమా చిత్రీకరణ



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** షైన్ స్టూడియో బ్యానర్ పై రూపొందుతున్న ప్రొడక్షన్ నెం. 2 సినిమాను ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంలో సోమవారం మంత్రి సీతక్క తనయుడు సూర్య, రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు బాదం ప్రవీణ్ లు ముఖ్యఅతిథులుగా హాజరై క్లాప్ కొట్టి సినిమా షూటింగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ములుగు జిల్లా ప్రాంతంలో షైన్ స్టూడియోస్ బ్యానర్ పై సినిమాను చిత్రీకరించడం అభినందనీయమని అన్నారు. ములుగు జిల్లా ప్రాంతంలో పుణ్య, పర్యాటక ప్రాంతాలు అనేకం ఉన్నాయని వారు పేర్కొన్నారు. సమాజానికి చక్కటి సందేశాన్నిచ్చే సినిమాను ములుగు జిల్లా ప్రాంతంలో తీయడం సంతోషించదగ్గ విషయమని వారు పేర్కొన్నారు. అనంతరం వారు సినిమా యూనిట్ బృందంతో కలిసి రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు చిత్ర యూనిట్ సభ్యులతో పాటు అతిథులకు స్వామివారి ఆశీర్వచనాలను,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ తహసిల్దార్ గిరిబాబు, వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు, ప్రొడ్యూసర్ వేణు యాదవ్, హీరో అజయ్, మూవీ డైరెక్టర్ నేరెళ్ల దేవేందర్, కో డైరెక్టర్ ఆర్య అరవింద్, లిరిక్స్ రైటర్ రాజ్ కుమార్, మూవీ ఎడిటర్ యానిక్, డిఓపి తరుణ్, అసిస్టెంట్ డైరెక్టర్ లోకేష్, ప్రొడక్షన్ మేనేజర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గౌతమ్, సిద్ధు, రఘు, రాహుల్, రఘుపతి, శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

# జెఇఇ అడ్వాన్స్‌డ్ ఫలితాలలో మోషన్ విద్యార్థుల ప్రభంజనం

### మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** జేఈఈ అడ్వాన్స్ 2026 ఫలితాలలో హన్మకొండ రాజస్థాన్ కోటా మోషన్ కాలేజీ విద్యార్థులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంక్ లు సాధించిన్నట్లు మోషన్ కాలేజీ చైర్మన్ వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. దేవాన్ష్ చౌహాన్ ఆల్ ఇండియా ర్యాంక్ 2513 (హాల్ టికెట్ నెంబర్ 266136364), బిట్ల హాసిని ఆల్ ఇండియా ర్యాంక్ 3267 (హాల్ టికెట్ నెంబర్ 266189265) సాధించినట్లు వేణు గోపాల్ గౌడ్ తెలిపారు. ఈ ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కాలేజీ యాజమాన్యం శాలువా, పుష్ప గుచ్ఛం ఇచ్చి అభినందించారు. జేఈఈ మెయిన్, జేఈఈ అడ్వాన్స్ ఫలితాలలో అత్యుత్తమ ర్యాంక్ లు సాధించడానికి తోడ్పడిన అధ్యాపకులకు, ప్రిన్సిపాల్ కు, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహించిన తల్లిదండ్రులకు కళాశాల యాజమాన్యం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజీ డైరెక్టర్ పెరుమాండ్ల అనిల్ గౌడ్, ప్రిన్సిపాల్ మారపల్లి సమ్మయ్య, కాలేజీ సిబ్బంది సుమన్, మౌనిక, ఉమ, మధు, వంశీ కృష్ణ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సాయిపేట గ్రామంలో ఆకస్మికంగా పర్యటించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**ప్రజాపక్షం/ధర్మసాగర్ :** ధర్మసాగర్ మండలం సాయిపేట గ్రామంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన రహదారి వెంట సైడ్ డ్రైన్ లేక మురుగు నీరు రోడ్డుపై ప్రవహిస్తుండడంతో వెంటనే సైడ్ డ్రైన్ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని గ్రామ సర్పంచ్ కు సూచించారు. డ్రైనేజ్ నిర్మాణానికి 15లక్షలు మంజూరు ఇస్తానని అతి త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఇప్పటికే గ్రామ పంచాయతీ భవనం మంజూరు అయిందని అన్నారు. త్వరలోనే రెండవ విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. సాయిపేట గ్రామ అభివృద్ధికి అన్ని విధాలా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మి నాగరాజు, ఉప సర్పంచ్ రాజేందర్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో రాణిస్తే గుర్తింపుతో పాటు రివార్డులు వస్తాయి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** విధి నిర్వహణలో రాణించే సిబ్బంది శాఖపరమైన గుర్తింపుతో పాటు రివార్డులు వస్తాయని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బంది సూచించారు. వరంగల్ కమిషనరేట్ కార్యాలయములో పోలీస్ సిబ్బంది శాఖపరమైన సమస్యలపై పోలీస్ అధికారులు ఏర్పాటు చేసిన దర్బార్ కార్యక్రమములో వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ముందుగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నీజాయితీతో పనిచేయాలని, శిక్షణ సమయంలో నేర్చుకున్నదే కోనసాగించాలని, ప్రభుత్వం అంటే ముందుగా గుర్తుకు వచ్చేది పోలీసులని, కావున పోలీసులు చేసే ప్రతి పని ప్రజలు గమనిస్తారని, అదే విధంగా ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం అధికంగా వుందని. దీని కారణంగా పోలీసులు తప్పు చేసిన, చేయకున్న సోషల్ మీడియా ద్వారా పోలీసుల వ్యతిరేకంగా ప్రచారం జరుగుతుందని. మీకు ఎదైన శాఖపరమైన లేక వ్యక్తిగత సమస్యలు వుంటే తన దృష్టి రావాలని, వీలైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని పోలీస్ కమిషనర్ తెలిపారు. అనంతం ఖైదీల ఎస్కార్ట్, ఇంక్రీమెంట్లు, విశ్రాంతి గదులతో పాటు పలు శాఖపరమైన సమస్యలు పోలీస్ సిబ్బంది పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుక వెళ్ళారు. ఈ సమావేశంలో అదనపు డిసిపిలు రవి, సూపరింటెండెంట్లు యాకుబ్ బాబా, సంధ్య, వహిద్ పాషా, గిరితో పాటు ఆర్.ఎస్.ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి మంచి జీవితం సాగించాలి

### హసన్ పర్తి సీఐ మహేందర్

**ప్రజాపక్షం/హసన్‌పర్తి :** నేర ప్రవృత్తికి స్వస్తి పలికి మంచి జీవితం సాగించాలని హసన్ పర్తి సీఐ సూచించారు.సమాజ శాంతి భద్రతలు కాపాడటానికై రౌడీ షీటర్లలో మార్పు తీసుకురావడానికి లక్ష్యంగా హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఎ.మహేందర్ పోలీసుస్టేషన్ ఆవరణలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మాట్లాడుతూ నేర ప్రవృత్తికి స్వస్తి పలికి మంచి జీవితం సాగించాలని తెలిపారు. భవిష్యత్తులో నేరాలలో పాల్గొంటే జీవితాంతం వరకు జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. ఆధునిక సాంకేతికత సహాయంతో రౌడీ షీటర్లపై పోలీసులు నిరంతరం నిగ్రహం ఉంచుతారని గుర్తుచేశారు.పదేళ్లపాటు ఏ నేరం చేయక సత్ప్రవర్తనతోమెలిగితే రౌడీషీట్ ఎత్తి వేస్తామని, తెలిపారు.కుటుంబ సమేతంగా సజీవ జీవితం సాగించి, సమాజంలో గుర్తింపు పొందాలని పిలుపు నిచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఉపయోగించుకుని, పిల్లల చదువులకు మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కౌన్సెలింగ్ కార్యక్రమంలో [18] మంది రౌడీ షీటర్లు పాల్గొని, భవిష్యత్తులో ఇకపై ఎలాంటి నేరాలకు పాల్పడ బోమనిసత్ప్రవర్తనతో ఉంటామని హామీ ఇచ్చారు.

## కూరపాటి వెంకటనారాయణకు ఘన సన్మానం

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** తెలుగు అకాడమీ చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర, జిల్లా నాయకులు ఘనంగా సన్మానించారు. సోమవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్న తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం నేతలు పద్మశాలి కుల బాంధవుడైన కూరపాటి వెంకటనారాయణకు కాంగ్రెస్ ప్రభుత్వం తెలుగు అకాడమీ చైర్మన్గా నియమించడంను ఆశిస్తూ సన్మానించారు. మార్కండేయుని చిత్రపటాన్ని అందజేసి చేనేత కండువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పద్మశాలి కులస్తుల అభ్యున్నతి కో సం అహర్నిశలు కృషి చేస్తానని, గత ప్రభుత్వం తెలుగు అకాడమీ ని పట్టించుకోలేదని దానికి తిరిగి పూర్వవైభవం తీసుకొస్తానని ధీ మా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశా లి సంఘం హనుమకొండ జిల్లా బచ్చు ఆనందం, రాష్ట్ర ఉపాధ్యక్షు లు వద్నాల నరేందర్, రాష్ట్ర కార్యదర్శి వెంగళ వేణుగోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు న ల్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

## బదిలీ నేపథ్యంలో వెటర్నరీ డాక్టర్ మాలతికి ఆత్మీయ వీడ్కోలు

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలోని పశువైద్యశాలలో గత 8 సంవత్సరాలుగా పశువైద్య అధికారిణిగా సేవలందించిన డాక్టర్ మాలతి హనుమకొండకు బదిలీ కావడంతో ఆమెకు ఘనంగా సన్మానం నిర్వహించారు.ఈ సందర్భంగా కొప్పూరు గ్రామ సర్పంచ్ గద్ద కుమారస్వామి, ఉపసర్పంచ్ మిరియాల రాణి రాజు,భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.డాక్టర్ మాలతి మాట్లాడుతూ, భీమదేవరపల్లి మoడల రైతులు తనకు అందించిన కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్‌డిఒకు సిపిఐ నాయకుల శుభాకాంక్షలు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** నూతనంగా హనుమకొండ జిల్లా ఆర్డీవో గా బాధ్యతలు చేపట్టిన వెంకటేష్ ను సిపిఐ నాయకులు మర్యాదపూర్వక కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ హనుమకొండ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏదునూరి వెంకట్రాజం, కొట్టే పాక రవి తదితరులు పాల్గొన్నారు.